## వెంకటేశ్వర హేచరీస్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళ



గజ్వేల్:22 ఫిబ్రవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ అమ్మకాలు పడిపోవడంతో వినియోగదారులకు అవగాహన కల్పించడం కోసం శ్రీ వెంకటేశ్వర హెచరిస్ ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. శనివారం గజ్వేల్ ఇందిరా పార్కు చౌరస్తాలో ఉచిత చికెన్ మేళా కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ప్రజలకు చికెన్ అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ 70 డిగ్రీల ఉష్ణోగ్రతలో చికెన్ వండి తినడం వల్ల బర్డ్ ఫ్లూ లాంటి వ్యాధులు రావని ప్రపంచ ఆరోగ్య సంస్థనే వెల్లడించిందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి చికెను, గుడ్లు తినాలని సూచించారు. చికెన్ గుడ్లు తినడం వల్ల ఎలాంటి వ్యాధులు రావని ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే చికెన్ మేళా కార్యక్రమాన్ని చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి,ఇక్బాల్,యాదగిరి,చికెన్ వ్యాపారస్తులు,వెంకటేశ్వర హెచరీస్ కంపనీ ప్రతినిధులు,బ్రాంచ్ మేనేజర్ కనక రెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జ్ మోహన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక విభాగం బలోపేతం కోసం కృషి చెయాలి - బండి రమేష్



కూకట్ పల్లి, ఫిబ్రవరి 22, ప్రజా కలం ప్రతినిధి: కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు కాస నర్సింహా యాదవ్ ను నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది . ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. బండి రమేష్ నర్సింహా యాదవ్ ను అభినందించి కాంగ్రెస్ పార్టీ నీపై నమ్మకం తో ఈ పదవి ఇచ్చినందుకు కార్మిక విభాగం బలోపేతం చేస్తూ పరిశ్రామిక రంగం లో పని చేస్తున్న అర్హులైన కార్మికులకు వారి సామాజిక న్యాయమైన సమస్యలపై పోరాడాలని అలాగే సంఘటిత, అసంఘటిత కార్మికులు మరియు భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉన్న ప్రభుత్వ పథకాలు ఇపించడం లో నీ వంతు కృషి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, సప్పిడి భాస్కర్, పడాల శివ నారాయణ, ప్రకాష్, హుస్సేన్, జమీర్, ఎండీ మోసిన్, ఎం మైసయ్య, ఎండీ నయీమ్, ఎజాజ్, మోసిన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంటుంది

### బేగంపేట్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 22.

మండల పరిధిలోని బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలొ విద్యార్థులు జిల్లా కలెక్టర్ మాసాయిపేట్ స్వేచ్ఛ స్మిత, జిల్లా విద్యాధికారి తౌర్రి అనుష, డిప్యూటీ ఈవో జోడు విష్ణు వర్ధన్, మండల విద్యాధికారి జాల వర్ష, ప్రధానోపాధ్యాయులు దుద్దెడ అంజలి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సిఆర్పిలు స్వామి, యాదగిరి, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పోలీసుల కవాతు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 22:

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో కలసి ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగా మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజా వెంకటరెడ్డి, సీఐ సురేష్,ఎస్సైలు గంగాధర్,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడతాయి

### - తొగుట సిఐ షేక్ లతీఫ్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 22. గ్రామాలలో దేవాలయాల రక్షణకు సీసీ కెమెరాలు తోడ్పాడుతాయి అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చని, నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక మాత ఎల్లమ్మ ఆలయంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతితో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతకొద్ది రోజుల నుంచి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాలలో దొంగతనాలు జరుగుతున్నాయని, ఆ దేవాలయాలలో, గ్రామాలలో సిసి కెమెరాలు లేకపోవడంతో నిందితులను పట్టుకోవడం కష్టమవుతుందన్నారు. గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాయపోల్ ఎస్సై రఘుపతి సీసీ కెమెరాల యొక్క ప్రాధాన్యత, నేరాల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రామారం గౌడ సంఘం వారు ముందుకు వచ్చి ఎల్లమ్మ దేవాలయంలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రధాన కూడలిలలో, ఆలయాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొన్ని గ్రామాలలో కెమెరాలు ఉన్నప్పటికీ అవి సరిగ్గా పనిచేయడం లేదని వాటికి మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకురావాలన్నారు. శాంతి భద్రతలు కాపాడటంలో నేరాలు నియంత్రించడంలో ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి, రామారంహౌగౌడ సంఘం అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్‌ను గెలిపించాలి

### హరికృష్ణను నమ్మడానికి బిసిలు అమాయకులు కాదు

### బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్



గజ్వేల్:22 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రసన్న హరికృష్ణ విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయాడు కళాశాలకు ఎగనామం పేట్టి పుస్తకాలు రాసి కోట్లకు రూపాయలు గడించాడు అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. గజ్వేల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టబద్రులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని కోరడం జరిగింది. ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తున్నాడు.అయన మాత్రం బిజెపి పార్టీ కను సన్నలలో పనిచేస్తున్నాడు. హరికృష్ణ బిజెపితో జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.రాజకీయ ఓనమాలు నేర్చుకునే సమయంలోనే నాలుగు పార్టీల అఫిస్ ల గుమ్మం తొక్కడం సిగ్గుచేటు, మొదట కాంగ్రెస్, వారు టికెట్ నిరకరించాడంతో బిఆర్ఎస్ పార్టీ వైపు చూశాడు. అక్కడ కూడ నిరాశ ఎదురైంది.ఇప్పుడు బిఎస్పి టికెట్ మీద పోటీ చేస్తున్నే బిజెపి పార్టీతో కుమ్మకై రాజకీయలు చేస్తున్నాడు. హరికృష్ణ తను ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తను చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయడు. ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఇప్పుడు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ లోకి పోటీ చేయడాన్ని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ప్రసన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీ గా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని అన్నారు. హరికృష్ణను నమ్మడానికి బిసిలు అమాయకులు కదాని, అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదు.కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవు.అలాగే పేద విద్యార్థుల కోసం వారు చేసిన కృషి కూడ ఏమీ లేదు.ఎందుకు హరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలి. తను స్వయంగా నాకు ఓట్లు వెయ్యాలి టీచర్ ఓటు మాత్రం బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ప్రసన్న హరికృష్ణ కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలని.ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నాను అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పొన్నం అనీల్ గౌడ్,రారోజుల శివ కుమార్,నార్ల అశోక్,పరునంది సంపత్,గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట లోని పలు కాలనీలలో సమస్యలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

శామీర్ పేట / ఫిబ్రవరి 22 ( ప్రజా కలం ప్రతినిధి ) :

తూముకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట వార్డులోని పలు కాలనీలలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ సమస్యలను తెలుసుకున్నారు. శనివారం ఉదయం శామీర్ పేట లోని పలు కాలనీలలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తో పాటు స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యాలయ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగము వారితో తిరుగుతూ కాలనీల స్థితి గతులను పరిశీలించారు. రానున్న వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని తెలిపారు. అవసరమైతే మంచి నీటి ట్యాంకర్లతో నీరు సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా కొరకై పురపాలక సంఘ కార్యాలయంలో



ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులో అందుబాటులో ఉన్న పవర్ బోర్ల పనితీరును పరిశీలించి అవసరమైతే వాటిని మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, గ్రామస్తులు కిషోర్ యాదవ్, మహేందర్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు




యాదాద్రి భువనగిరి / వలిగొండ ఫిబ్రవరి 22 ప్రజాకలం: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు భువనగిరి పురపాలక సంఘం పరిధిలో గల రాయగిరి బైపాస్ రోడ్డు కమాన్ వద్ద ఘనంగా నిర్వహించారు.తొలుత శ్రీ లక్ష్మి నరసింహా స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి తన అభిమాన సంఘం ఆధ్వర్యంలో రాయగిరి సహృదయ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్ వేడుకల్లో పాల్గొన్నారు.పట్టణ చౌరస్తాలో జిల్లా నాయకులు కుతాడి సురేష్,ప్రముఖ న్యాయవాది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ మాల ప్రత్యేక ఆకర్షణగా నిలులిచింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,భువనగిరి మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ర్యాకల శ్రీనివాస్,టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానది జలాల పంపకం విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు సలహాలను తీసుకోవాలి

### బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్

మల్కాజిగిరి,ఫిబ్రవరి22, (ప్రజా కలం ప్రతినిధి)

కృష్ణానది జలాల పంపకం విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు,గత ప్రభుత్వం సలహాలను నేటి రేవంత్ ప్రభుత్వం తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ అన్నారు.శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కృష్ణా నది జిల్లాలను ఏపీ ప్రభుత్వం దోపిడీ చేసిందని ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం విరమానుకోవాలని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు విలేకరుల సమావేశంలో కృష్ణాజిల్లాలపై చెప్పేంతవరకు ప్రభుత్వానికి సోయి లేదని ఏదేవా చేశారు.కృష్ణాజిల్లాల వాడకంపై నిర్వహించే సమావేశానికి



వేషాచాలకు వెళ్లకుండా హరీష్ రావును ఆహ్వానించాలని గత పది సంవత్సరాలుగా మంత్రిగా భారీ నీటి పరదాల శాఖ మంత్రిగా పనిచేసే నా అనుభవం హరీష్ రావుకు ఉందన్నారు.ఆయన అనుభవాన్ని తీసుకొని తెలంగాణ రైతులకు సాగునీటికి హైదరాబాద్ కు తాగునీటికి తెచ్చేలా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించాలని బిజెపి వాళ్లు పెద్ద పెద్ద మాటలు చెప్పడం కాకుండా చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం బిజెపి పైనే ఉంటుందని తక్షణం నీటి తరలింపును బిజెపి రాష్ట్ర నాయకులు కేంద్ర నాయకులతో మాట్లాడి బాబు ను కట్టడి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాజకీయాలు మాని తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా పైన ఉద్యమించి సాధించుకోవాలన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలి

### ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి22:

ఆర్మూర్ పట్టణంలోని మంచినీటి సరఫరా అయ్యే మంచినీటి కేంద్రాన్ని



మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. రానున్న వేసవి దృష్ట్యా పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తాగునీటి పైప్‌లైన్లతో పాటు, నీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రామ్‌నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు .పాఠశాల పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు.

## డీ.ఎల్.ఎన్. చారి జన్మదిన వేడుకలు ఘనంగా జరపేందుకు ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 22:

జిల్లాలో ప్రముఖ సంఘ సేవకులు,సీనియర్ జర్నలిస్ట్, డిఎస్సి 1998 అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుల యూనియన్ నాయకులు డీ.ఎల్.ఎన్. చారి జన్మదిన వేడుకలు ఈ నెల 23న అత్యంత ఘనంగా జరపడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ యూనియన్ నాయకులు, సంఘ సేవకులు, రాజకీయ ప్రముఖులు చారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో నిరంతరం ముందుండే ఆయన కార్మిక హక్కుల పరిరక్షణ కోసం



కొనసాగిస్తున్న పోరాటాన్ని ప్రశంసించారు. జన వికాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయి. చారి శ్రేయోభిలాషులు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. ఈ సేవా కార్యక్రమాలు మరింత మందికి మేలు చేయాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు.

## పలు దాబాలపై కేసులు నమోదు చేసిన పోలీసులు

శామీర్ పేట / ఫిబ్రవరి 22 ( ప్రజా కలం ప్రతినిధి ) : పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పలు దాబాలపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం రాత్రి శామీర్ పేట మండలం తుర్కపల్లి లోని జీనోమ్ వ్యాలీ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఓపెన్ వెంచర్ లు, ఫామ్ హౌస్ లు, దాబాలు తనిఖీలు చేశారు. ఇట్టి తనిఖీల్లో ఓపెన్ వెంచర్ లో మద్యము సేవిస్తున్న 14 మంది యువకుల పై కేసులు నమోదు చేశారు. దాబాలు చెక్ చేయగా తుర్కపల్లి మెయిన్ రోడ్డు లోని రంగీళ దాబా, రాయల్ దాబా, క్లాసిక్ దాబాలలో మద్యము అనుమతించినందుకు 3 దాబాలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 22: మోర్తాడ్ మండలంలోని శేట్ పల్లి గ్రామానికి చెందిన బండ్ల భీమన్న S/o లేట్ శివయ్య, వయస్సు: 55సంవత్సరములు, కులం: నాయక్ పోడ్, వృత్తి: కులీ శేట్ పల్లి గ్రామానికి చెందిన చెరువులోనికి స్నానం చేసేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయినట్లు అతని తమ్ముడు బండ్ల రాజన్న S/o లేట్ శివయ్య, వయస్సు: 45సంవత్సరములు, వృత్తి: కులీ ఇచ్చిన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంబించనైనది అని మోర్తాడ్ ఎస్సై బి.విక్రమ్ తెలుపినారు.



## కొనసాగుతున్న 'ఫారెస్ట్ అర్బన్ పార్క్' నిర్మాణ పనులు

**- పనులను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు**



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 22 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎల్లారెడ్డి-నిజాంసాగర్ ప్రధాన రహదారి పక్కన 50 హెక్టార్లలో మొదటి విడతలో భాగంగా రూ. 1.20 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన ఫారెస్ట్ అర్బన్ పార్క్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జనవరి 26వ తేదీన ఎమ్మెల్యే మదన్మోహన్రావు జిల్లా ఫారెస్ట్ అధికారులతో కలిసి ఈ పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్మాణ పనులను శనివారం కామారెడ్డి మొబైల్ పార్టీ ఎఫ్ ఆర్ ఓ చరణ్ తేజ, శ్రీనివాస్ నాయక్ డిఆర్ఓ ఎల్లారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరణ్య అర్బన్ పార్క్ నిర్మాణ పనులలో భాగంగా టాయిలెట్ బ్లాక్స్, మెయిన్ ఎంట్రీ గ్రేట్, టికెట్ కౌంటర్, సందర్శకులు కూర్చోవడానికి సిసి గుడారాలు, కాంపౌండ్ వాల్, వెనకవైపు చైన్ లింకు ఫెన్సింగ్ వంటి పనులను నిర్మించినట్లు తెలిపారు. అనంతరం వారు గుత్తేదారుతో మాట్లాడుతూ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. అలాగే వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని క్యూరింగ్ కంపల్సరీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వారి వెంట హసన్ పల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సవిత, కాంట్రాక్టర్ జగన్నాథరెడ్డి ఉన్నారు.

## జోరుగా బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 22 ప్రజా కలం ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా కొనసాగుతోంది. బిజెపి నాయకులు, కార్యకర్తలు బృందాలుగా విడిపోయి తమకు కేటాయించిన గ్రామాలలో పట్టభద్రులను కలుస్తూ తమ పార్టీ అభ్యర్థి అంజిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా శనివారం ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి కి తమ మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజేపీ మండల ఇంచార్జి ఉమ్మనగారి రాజమోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, వెంకటరెడ్డి, సబ్దల్ పూర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ నూతన కమిటీల ఎన్నిక



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 22 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల, పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను శుక్రవారం రాత్రి ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు తెలిపారు. ఈ మేరకు కమిటీల పూర్తి వివరాలను ఆయన వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులుగా రామగళ్ల శివనందం, ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజు, ఉపాధ్యక్షులు మీదింటి పోలు, కోశాధికారిగా ఏర్పుల మహేందర్ లను ఎన్నుకున్నా మన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులుగా రోడ్డ నరేష్, ఉపాధ్యక్షులు బక్కోళ్ల సాయిబాబు, బక్కోళ్ల కిషన్, గుంటి గారి భూమేష్, సంగని సంతు, ప్రధాన కార్యదర్శి మర్లు సాయిలు, కోశాధికారి రోడ్డ కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రొడ్డ కాశీరాం, సలహా దారులుగా సంఘని లక్ష్మయ్య, మర్లు సాయిబాబాలతో పాటు మండల కమిటీ సీనియర్ సలహాదారుడు గుడ్డెనోళ్ల మానేయ్య ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.

## భిక్కనూర్ లో కాంగ్రెస్ నేతల
## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 22 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నే గెలిపించాలని ఆ పార్టీ ఎల్లారెడ్డి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వాసవి గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ ఓటర్లను కోరారు. శనివారం వారు మండలంలోని భిక్కనూర్ గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పలువురు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారిని కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## మహాశివరాత్రి వేళ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**భక్తుల ప్రయాణ సౌకర్యం కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు**

**శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 సర్వీసులు**



సిటీబ్యూరో:ఫిబ్రవరి 23ః ప్రజాకలం ప్రతినిధి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నెల 26న మహా శివరాత్రి కాగా, 24 నుంచి 28వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

**43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులు**

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం, వేములవాడక, ఏడుపాయలు, కీసరగుట్ట,వేలాల, కాళేశ్వరానికి,కొమురవెల్లి శైవ క్షేత్రాలను భక్తులు సందర్శించుకోనున్నారు. వాటితో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనితో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేసినట్లు యాజమాన్యం తెలిపింది.

**మహాశివరాత్రి వేల టిక్కెట్ ధరలో మార్పులు...ప్రత్యేక బస్సులకు మాత్రమే...** రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 24 నుంచి 27 తేది వరకు (నాలుగు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరించిన టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయని వివరణ ఇచ్చారు. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 26 నుంచి 28 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయిని తెలిపారు. ప్రత్యేక బస్సులకు సంబందించిన సమాచారాన్ని బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులతో గుర్తించవచ్చని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు.

**మాహాలక్ష్మి పథకం వర్తిస్తుంది**

మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను www.tgsrtcbus.in వెబ్సైట్ లో చేసుకోవచ్చని అన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

## పీహెచ్డీ కాలపరిమితి సంవత్సరం పొడింగించాలని
## ఓయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా



హైదరాబాద్,ఫిబ్రవరి22, (ప్రజా కలం ప్రతినిధి)

ఉస్మానియా యూనివర్సిటీ 2018 బ్యాచ్ కు చెందిన పీహెచ్డీ కాలపరిమితిని ఒక సంవత్సరం పొడిగించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పరిశోధక విద్యార్థులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయంలో శనివారం ధర్నాకు బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 2018 ఆగస్టు నుండి 2019 వరకు రెండు విడతలుగా అడ్మిషన్ పొందిన తాము కరోనా కరోనా వల్ల రెండు సంవత్సరాల సమయాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ నిబంధనల మేరకు వృథా అయిన కరోనా కాలాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. వీసీ వచ్చి తమకు హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చి పిహెచ్డి పూర్తి చేయడానికి అనేక ఆటంకాలు ఎదుర్కొన్నామని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పరిశోధన విద్యార్థులకు ఎటువంటి ఫెల్లోషిప్లు ఇవ్వకుండా, పరిశోధన కుంటుపడేవిధంగా, ఉన్నత విద్యవైపు రాకుండా కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజ్ఞప్తి మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. నరేష్ రెడ్డి, ఓఎస్డి జితేందర్ నాయక్ పలు సార్లు వీసీ తో ఫోన్లో మాట్లాడారు ఈ నెల 28 లోపు వీసీ నాయకత్వంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి 2018 పరిశోధక విద్యార్థుల గడువును పొడిగించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పరిశోధక విద్యార్థులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు కొమ్ము శేఖర్ మాదిగ, జీడి అనీల్ కుమార్, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, క్రాంతి నాయక్, ఆదివాసీ అరుణ్, మెడి కార్తీక్, క్రాంతిరాజు, పెద్దమ్మ రమేష్, నాగరాజు, తప్పెట్ల ప్రవీణ్, సూర్యం, మేకల రవి, సుదీర్ కుమార్, అలేఖ్య, వాణి, కళ్యాణి, నాగమ్మ, సాయి భవాని, పద్మ, రీతి, రజిత, జ్యోతి, కృష్ణవేణి, రమేష్, శవ, లక్ష్మణ్, సందీప్, చందు, విజయ్ కుమార్, ప్రభాకర్, కృష్ణ, రవి, నరేష్, రాజు, వెంకటేష్, మహేష్, హేమ సుందర్, కరుణాకర్, సతీష్, నాగేశ్వర్ రావు, శివరాజు, దనరాజు, శ్రీ యాదవ్, పరమేష్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరు,తినుబండారుల వ్యాపారులు వ్యక్తిగత,
## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**మల్కాజిగిరి,డిప్యూటీ కమిషనర్ రాజు**



మల్కాజిగిరి,ఫిబ్రవరి22, (ప్రజా కలం ప్రతినిధి)

చిరు,తినుబండారుల వ్యాపారులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజు తెలిపారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో తినుబండారాల వ్యాపారంలతో రాజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు వ్యాపారాలు ముఖ్యంగా తినిబండారాల్లు తయారు, అమ్మకాల సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటువ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. వేసవికాలంలో ప్రజలు అధికంగా నీటి శాతాన్ని వినియోగిస్తారు కాబట్టి దానిలో కలుషితం లేకుండా చూడాలని చెప్పారు. ప్రతి వ్యాపార సముదాయం ముందు 100 లీటర్ల సామర్థ్యం గల చెత్త డబ్బాతో పాటు నలుపు కలర్ కవర్ ను ఉంచాలని, వ్యర్థాలను జిహెచ్ఎంసి ఆటోలకు అందించాలని రోడ్లపైన గాని మురుగునీటి కాలువలు కానీ బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని అలా వేస్తే జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. వంట తయారీకి వినియోగించే పదార్థాలు కూడా కల్తీ లేకుండా చూడాలని ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ నిర్వాహకులు నిబంధనలను పాటించాలని లేనియెడల కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రతి వ్యాపారి ట్రైడ్ లైసెన్స్ ను పొందాలని ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప వైద్యాధికారి డాక్టర్ మంజుల, ఫుడ్ సేఫ్టీ అధికారి జగ్గారెడ్డి, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటలలో రాణిస్తున్న తనీష్



కూకట్ పల్లి, ఫిబ్రవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నిర్వహించిన హైస్కూల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో కూకట్ పల్లి శాంతినగర్ బ్రాంచ్ వాలీబాల్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. హైదర్ నగర్ లోని శ్రీ చైతన్య బాయ్స్ హాస్టల్ సమీపంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో 13 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో శ్రీ చైతన్య స్కూల్ కూకట్ పల్లి శాంతినగర్ బ్రాంచ్ వాలీబాల్ జట్టు విజేతగా నిలిచింది. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో తనీష్ బెస్ట్ ఛాంపియన్ గా నిలిచాడు. వాలీబాల్ తో పాటు త్రోబల్, బ్యాడ్మింటన్, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచి కూకట్ పల్లిలోనీ పాఠశాలకు వస్తున్న విజేతలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్ రిమాండ్

**- 50 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం**



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 22 ప్రజా కలం ప్రతినిధి : దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి, అతడి నుండి 50 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేవునిపల్లి, కొట్టాల గ్రామాల్లో గత డిసెంబర్ 16 న అర్ధరాత్రి ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసారని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ రెండిళ్లలో దొంగతనానికి పాల్పడిన జ్ఞాన్ సింగ్ మెదక్ వాసి కాగా, మరో ఇద్దరు గుజరాత్ వ్యక్తులు కలిసి దొంగతనాలు చేశారని తాము గుర్తించామన్నారు. దర్యాప్తులో భాగంగా మొదటి నేరస్థుడైన జ్ఞాన్ సింగ్ ని పట్టుకొని విచారించగా నేరం అంగీకరించా డని, అతని వద్ద నుంచి సుమారు 50 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం అతన్ని కామారెడ్డి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ చోరీ కేసు చేదనలో కష్టపడిన ఎస్సై, పోలీస్ కానిస్టేబుళ్లు ఇద్రిస్, వెంకటరమణ, ప్రసాద్ లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## గౌతమ్ నగర్ ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి,ఫిబ్రవరి22, (ప్రజా కలం ప్రతినిధి) గౌతమ్ నగర్ ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ప్రాజెక్టు అధికారులతో గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి నుండి టెక్నికల్ ఇష్యూ లెటర్ ను రైల్వేకు జారీ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గౌతమ్ నగర్ చౌరస్తా నుండి సాయి నగర్ చౌరస్తా వరకు ప్రజలకు సంబంధించిన ఎలాంటి ప్రాపర్టీ డామేజ్ కాకుండా నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. త్వరలో పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ప్రాజెక్టు ఈ ఈ రోహిణి, రేణుక, డి ఈ సుదర్శన్, ఏ ఈ ప్రశాంత్, బి ఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య, వేకల రాము యాదవ్, అమిరుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, వంశీ ముదిరాజ్, సుమన్ గౌడ్, భాగ్యలందరావు తదితరులున్నారు.

## బాల్యం చాలా గొప్పది..!

**విద్యార్థి దశలోని జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి**



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 22.


రాయపోల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్మముల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పదవులను, ఉన్నత ఉద్యోగాలను సంపాదించేందుకు ఇలాంటి కార్యక్రమము స్ఫూర్తినిస్తుందని వారు కోరుకున్న స్థానాల్లో గొప్పగా భవిష్యత్తులో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి లోపు ఉండే బాల్యం చాలా గొప్పదని మంచి మంచి ఆలోచనలకు అంకురార్పణ కలిగిస్తుంది అన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఎం.సంజయ్, ఆర్జేడిగా టి.జస్వంత్, డీఈవో ఎం.రామ్ చరణ్, డిప్యూటీ ఈవో టి.శివతేజ, ఎంఈఓ ఏ.సాయి చరణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

**- జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం**

గజ్వేల్:22 ఫిబ్రవరి 2025 ( ప్రజాకలం ప్రతినిధి )

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను పార్టీ సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి పలువురు నాయకులు సిద్దిపేట



జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులతో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని, ఇందుకు నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ బాధ్యతలు చేపడుతున్నారని ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవేందర్ చౌదరి, అయిల మహేందర్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, గుండారం నవీన్, నాగు ముదిరాజ్ పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం ఎందుకో?

## రోడ్డుపై కంకర పోశారు రోడ్డు పనులు మార్చారు

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి ఫిబ్రవరి 22 అందోల్ నియోజకవర్గం లోని రాయికోడ్ మండల పరిధిలోని మైబద్వార్ మనూర్ మండల పరిధిలోని రాయిపల్లి నుండి శిరూర్ వరకు రోడ్లపై కంకర పోసి నిలిపివేయడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది రోడ్డుపై పోసిన కంకరపై ద్విచక్ర వాహనదారులు స్కిట్ అయిపోయి పోతున్నారు సుమారు రాయిపల్లి బ్రిడ్జి నుండి మైబత్పూర్ వరకు మూడు కిలోమీటర్లు ఉన్నప్పటికీ దాంబర్ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు ప్రతిరోజు నిత్యం తిరిగే ప్రయాణికులకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారు రోడ్లపై వెళ్తున్న సమయంలో దుమ్ము రావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేయాలని పలువురు ప్రయాణికులు కోరారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## - మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్




శామీర్ పేట / ఫిబ్రవరి 22 ( ప్రజా కలం ప్రతినిధి ) :

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కేశవరం గ్రామానికి 101 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గూడు లేని ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారుల సూచనలు సలహాలు పాటించి ఇండ్లు నిర్మించుకోవాలని, ఇండ్లు పెద్దగా నిర్మించి అప్పుల పాలు కావద్దని సూచించారు. తొందరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ మూర్తి, డిఈఈ భగవంత రావు, పంచాయతీ సెక్రెటరీ గౌతమి, మాజీ ఎంపిటిసి హనుమంత రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, మల్లేష్ యాదవ్, రామస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెతుకు సీమను పాతాళానికి తొక్కేసింది బిఆర్ఎస్,బిజెపి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రి కొండ సురేఖ

మెదక్ ఫిబ్రవరి 22(ప్రజాకలం ప్రతినిధి) మెతుకు సీమను అభివృద్ధికి నోచుకోకుండా పాతాళానికి తొక్కేసింది బిఆర్ఎస్ బిజెపి అని మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రి కొండ సురేఖ అన్నారు. మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో డీసీసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,పట్ట బద్రుల ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 56 వేళ మందికి ఉద్యోగం కల్పించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎమ్మెల్యేల గెలుపుకు ఎలా కృషి చేశారో అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు స్థానిక ఎన్నికలకు కూడా కృషి చేయాలన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపే విధంగా సిఎం తో మాట్లడినాననీ,మహిళ సాధికారిత దిశగా కాంగ్రెస్ పనిచేస్తుంద న్నారు. 14నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. 30 సంవత్సరాల విద్యా సేవ 50 వేళ మందికి విద్య బోధన చేసిన సౌమ్యుడు నరేందర్ రెడ్డి అని,27 వ తేది జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ స్వచ్ఛ పరిపాలనకు కాంగ్రెస్ నిలువుటద్దం అన్నారు. పోటీలో ఉన్న వ్యక్తుల్లో ఎవరికి ఓటు వేయాలి చెప్పకుండానే అర్థం అవుతుందన్నారు. జిల్లాలో ఇద్దరే కాంగ్రెస్ ఎంఎల్ఏ లు మెదక్ జిల్లాలో ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తి మీ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు. ఏంపి రఘునందన్ రావు గెలిచి ఏంచేసాడని వారు ప్రశ్నించారు. 8 మంది ఎంపీలు బడ్జెట్ లో తెలంగాణకు తెచ్చింది గాడిద గుడ్డు అని అన్నారు. బిజెపితో ఒరిగేది ఏమీ లేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ 18 గంటల పనిచేస్తున్న వ్యక్తి సిఎంరేవంత్ రెడ్డిఅని అందుకే కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులు, హాఫిజుద్దీన్,శ్రీనివాస్ చౌదరి, పరుశురాం గౌడ్,మాజీ కౌన్సిల్ మెంగని విజయ లక్ష్మి,బట్టి సులోచన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి22:

నిజామాబాద్,కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ,పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం జక్రాన్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ఈ నెల 27న పోలింగ్ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పోలింగ్ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటి క్రమసంఖ్య, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. పాఠశాలలోని కిచెన్, తరగతి గదులను తనిఖీ చేశారు. అంతకుముందు కలెక్టర్ ఆర్మూర్ మండలం మునిపల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, బియ్యం బస్తాలకు ట్యాగ్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా కేటాయించబడే ప్రతి రైస్ బ్యాగ్ కు తప్పనిసరిగా ట్యాగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ డీ.ఎం ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. న్యూ డైట్ మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.




# శ్రీ విష్ణు శివాలయంలో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ



శామీర్ పేట / మూడు చింతలపల్లి, ఫిబ్రవరి 22
( ప్రజాకలం ప్రతినిధి ) :

ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ ను విడుదల చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో అతి పురాతనమైన అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా కళారత్న శ్రీ బ్నీం రచించిన భక్తి గీతం పోస్టర్ ను ఉద్దమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.........ప్రజలు దైవం పై నమ్మకం పెట్టినప్పుడే అది మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు. అంతకు ముందు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంభక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ రాఘవ రెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, జహంగీర్, తుమ్మ సత్యనారాయణ, జనార్ధన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 25న వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయండి


## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

భూదాన్ పోచంపల్లి బీఫిబ్రవరి 22,(ప్రజా కలం ప్రతినిధి)

ఈనెల 25న వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ మండల స్థాయి నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ పరిధిలోని నారాయణగిరిలో సిపిఎం శాఖ సమావేశం జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము కన్నా మేము అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా అదనంగా పెంచి ఇస్తామని చెప్పి అమలు చేయడంలో సంవత్సరం గడిచిన అందరికీ చేయలేకపోయారని ఇంకా 40% రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కూడా అందరికీ రాలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలిగొండలో నిర్వహిస్తున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశం మార్చి మాసంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోవు పోరాటాల గురించి, ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న సిపిఎం ఇండియా మహాసభలో రూపొందించబోవు కర్తవ్యాలను కూడా ఈ సమావేశంలో చర్చిస్తామని తెలియజేశారు. ఈ విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ , శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, సభ్యులు గూడూరు జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, సామల సత్తిరెడ్డి, కర్ణపు నారాయణ, గూడూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన అవసరం




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 22:

ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వల్ల ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ఎంతోమంది విద్యార్థులు యువతి యువకులు తమయొక్క జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని అలాంటి స్థితి నుంచి వీల్కైనంత తొందరగా సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉంటుందని అందుకోసము మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల మీద అవగాహన విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలని ప్రతి ఒక్కరూ ఈ విషయంలో జాగ్రత్త వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ సూచించారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆవిడ మాట్లాడుతూ కొంతమంది తమ యొక్క సంపాదన కోసము ఇతర అన్కైతిక వ్యవహారాల కోసం అమాయకుల్కైన ఎంతో మందికి మాదక ద్రవ్యాలను అలవాటు చేసి వాటికి బానిసలుగా మారుస్తున్నారని అలాంటి వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని అంతేకాకుండా మన చుట్టూ ఉన్న వారిలో ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసగా మారితే వారిని వెంటనే డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని మాదకద్రవ్యాల నిర్మూలన కోసము ప్రభుత్వము ఎంతో విశేషంగా కృషి చేస్తున్నదని ఆమె తెలిపారు. చిన్నపిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ళ వరకు అందరికీ ఏదో ఒక రూపంలో మాదకద్రవ్యాలను అలవాటుగా మార్చే ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయని వాటన్నింటి నుంచి సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంటుందని వారు గుర్తు చేశారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ విశాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ నాగరాజు, మల్లేష్, ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు, సుధాకర్ వివిధ సెషన్లలో బాధకద్రవ్యాల నిర్మూలన మీద యువతి యువకులకు అవగాహన కల్పించారు. కామారెడ్డి నిజామాబాదు జిల్లాల నుంచి ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు జిల్లా యువజన అధికారిని శ్కెలి బెల్లాల్ తెలిపారు, శిక్షణ పొందిన యువతి యువకులు తమ తమ ప్రాంతాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసము అవగాహన కరపత్రాల పంపిణీ, ఇతర కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వ శాఖలతో కలిసి పని చేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గడియారాలు అందజేసిన గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థం కుమారుడు గడ్డం జయప్రకాష్



భూదాన్ పోచంపల్లి బీఫిబ్రవరి 22,(ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ స్కూల్ నేతాజీ యువ జన సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గడియారాలను గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు గడ్డం జయప్రకాష్ గోడ గడియారాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరు రామాంజనేయ గౌడ్ ,గునిగంటి రమేష్, కొయ్యడ నరసింహ ,గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్ ,ముప్పిడి శ్రీనివాస్, మస్నా ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office : 1-7-998/3, 2nd floor, Dwarakamani Complex, Ram nagar, near Ramnagar 'X' Roads, Hyderabad-500020, Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com